
# గణేశా! మై ఫ్రెండ్

ఐ. కవిత



బ్రౌన్ కలిపిన గ్లాసు పట్టుకుని పరుగెత్తు [illegible] ది హాల్లోకి వచ్చి [illegible]

వంశీ - అక్కడలేడు. [illegible] లో ఏదయినా పాడుపనిచేస్తూ [illegible] బ్డంగా ఉన్నాడేమో అని చూసింది. అక్కడా లేడు. బయటి కొచ్చి గోడమీద చూసింది. ఉహు. ప్రహరీ గోడమీద కూడా లేడు. చెట్టుమీద ఉండితీరతా దని... చెట్టంత కొడుకు కాకపోయినా... చెట్టు కొమ్మ మీద చూసింది. ఉహు చెట్టు మీదయినా లేడు. మరెక్కడికి పోయాడు? ఆమె ఆలోచనలో పడింది. వాడి అడ్రసు లన్నీ వెదికేసినట్లే. రోడ్డు మీదకి వెళ్లడు. ఎవ రింటికీ అసలు వెళ్లడు. మరి ఏడీ? ఎక్కడు న్నాడు? వంశీ కనిపించకపోయేసరికి ఆమెకి ఆశ్చర్యం వేసింది. దాని వెనుకే భయమూ వేసిం ది. మనసు పరిపరివిధాల పోసాగింది.

వంశీ ఒంటిమీదకి ఒచ్చినవి మూడేళ్లు కూ డా పూర్తిగా లేవు. కానీ ముల్లోకాలనీ అల్ల కల్లో లము, అతలాకుతలమూ చేసెయ్యగలిగినంత అల్లరి పిల్లాడు. టూత్‌పేస్ట్ ట్యూబ్‌ని వలయాకా

రంలో పిండుతూ "అమ్మా! చెగోడీలు... తిను" అంటాడు. పాలప్యాకెట్లు కత్తిరించే కత్తెర పట్టుకొచ్చి – "కటింగ్ చేత్తా" అంటాడు. ఒకసారి లాగే కుక్కపిల్లకి హెయిర్ కటింగ్ చేయబోయాడు. అదృష్టవశాత్తూ అది కరవకుండా కరచినంత పనిచేసి పారిపోయింది. కరిస్తే చచ్చే చావయ్యేది.

కూరగాయలు తను తరుగుతానంటాడు. స్టవ్ వెలిగిస్తానని గొడవచేస్తాడు. ప్రమాదమని తను వాడిని స్టవ్ వైపు రానివ్వదు. అందుకని తను చూడనప్పుడు పిల్లిలా వెళ్లి స్టవ్ ఆర్పేస్తాడు. ఏమీ ఎరగని నంగనాచిలా వచ్చేస్తాడు. టీవీలో కార్టూన్ చానెల్ పెట్టుకుని టామ్ అండ్ జెర్రీ చూస్తూ వాటికంటే ఎక్కువ గోలచేస్తాడు... అరుపులు... కేరింతలతో. ఆ ఛానలున్నంత సేపూ వాడు మరెవరినీ మరో ఛానల్ పెట్టుకోనివ్వకుండా రిమోట్‌ని ఎవరికీ కనపడని విధంగా దాచేస్తాడు. టీవీ ఎక్కువగా చూస్తాడు. వొట్టి దూకుడు. మేలుకుని ఉంటే – క్షణంసేపు ఖాళీగా స్థిమితంగా ఉండడు. ఏదో ఒక అల్లరిపని చేస్తూనే ఉంటాడు.

గోడమీద పరుగెడుతూండే వాడిని చూస్తుంటే తనకి గుండె దడదడలాడుతుంది. వీధి వాకిలిలో ఉన్న చెట్టుమీద వాడు ఆ కొమ్మ మీంచి యీ కొమ్మకి, యీ కొమ్మమీంచి ఆ కొమ్మకీ కోతిలా మారుతుంటే – చూసే తనకి భయమేస్తుంది ఎక్కడ పడిపోతాడో అని. వాడికి మాత్రం ఏ జంకూ ఉండదు. వొట్టి దుడుకు పిల్లాడు... దుందుడుకు పిల్లాడూను. వీడల్లరి చూసి భరించలేక... ఓడిపోయి... ఇద్దర్ని కందామనుకున్న తాను వీడొక్కడినీ పెంచగలిగితే అంతే చాలని ... ఆపరేషన్ చేయించేసుకుంది. అంత అల్లరి వాడు వాడు!

వీడల్లరి తట్టుకోలేక – "బళ్లో వేసేద్దాం.... ఎలాగూ మూడేళ్లు వచ్చేసాయిగా ఆరునెలల క్రితం..." అంది తను ఆయనతో. నిన్నరాత్రి పడకగదిలో. వంశీ తనవైపు అలక మొహం పెట్టిచూస్తూ "నేను బడికెల్లను" అన్నాడు. "నీ యిష్టమేంటి? నేన్నిన్ను బళ్లో పడేస్తాను. నీ అల్లరి నేను భరించలేకపోతున్నాను" అంది తను వాడిని ఉడికిస్తున్నట్లు.

"గోపీ వాళ్లు బడికివెళ్తున్నారు కదరా వంశీ! బడికయితే ఆటోమీద వెళ్లొచ్చు. బూట్లు వేసుకోవచ్చు. స్కూల్లో ఎంత బాగుంటుందో తెలుసా?..." అని వారు చెప్పబోతే – "ఏం బాగుండదు" అనేశాడు వంశీ ఒక్క ముక్కతో కొట్టిపారేస్తూ.



"లేదులేదు... బడి చాలా బాగుంటుంది. ఆడుకునేందుకు బొమ్మలుంటాయి, పెద్ద గ్రౌండులో పరుగులు పెట్టొచ్చు, ఉయ్యాలలూగొచ్చు. ఇసకలో గెంతొచ్చు..." వాడిని అవీయివీ చెప్పి ఊరించబోయారాయన. ఆయన – ఆఫీసులో ఏం సుఖపడతారో అంతే... ఇంటికొచ్చిన దగ్గర నుంచీ యీ పిల్లరాక్షసుడికి బలి అయ్యారన్నమాటే. బకాసురుడికి భోజనం అయ్యేందుకు ఒప్పందం చేసుకున్నట్లు... నేనూ మావారూ ఒక ఒప్పందం చేసుకున్నాం. వారు యింటి దగ్గరున్నంతసేపూ వారు వాడికి బలౌతారు. మిగిలిన వేళలో నేను భరిస్తాను వంశీని. అలిఖిత ఒప్పందం యిది మా ఆలుమగలు మధ్య. పది కోతుల అల్లరి మా వంశీ ఒక్కడే చేసెయ్యగలడు. ఇది మీకు అతిశయోక్తి లాగో, అబద్ధం లాగో అనిపిస్తే – ఓసారి మా యింటికొచ్చి ఒక గంటసేపు మా వంశీ సంగతిని ప్రత్యక్షంగా చూడండి. కష్టాలు మీరే కండ్లారా – 'మీరు పూర్తిగా... అంతా రాయవేసేవుకోకుండా రండీ' అని.

పెన్నులకు క్యాప్‌లుండకపోయినా... పెన్సిల మూతలు కనిపించకుండాపోయినా, బాట్లుండి సాక్స్ అడ్రస్‌లేకపోయినా... బాత్‌రూమ్‌లో నిండా నింపి ఉంచిన బకెట్‌లో ముప్పాతిక మగ్గుడు నీరయినా మిగలకపోయినా... పప్పుబిళ్ల రూపం మారి... సబ్బుముద్ద అయినా... అవి ఎవరి మహాత్యమా అని మేము ఆలోచించి బుర్రబద్దలు కొట్టుకోనక్కర్లేదు. అలాంటి పనులన్నిటికీ ఒకటే అడ్రస్... వంశీ. ఆనాటి కృష్ణుడు అల్లరి చేసినా పైవాళ్ల యిళ్లల్లోనే. పాలకుండలు పగలకొట్టినా, వెన్న చుట్టలు దొంగిలించినా, పెరుగు కడవలు జుర్రేసినా – ఆ లీలలన్నీ యితరుల యిళ్లల్లోనే తప్ప వాళ్లింట్లో కాదు. యశోద దగ్గర చిన్ని కృష్ణుడు బుద్ధి



ప్రముఖ రంగస్థల, టి.వి., సినీనటుడు, రచయిత శ్రీ విడదల సాంబశివరావు రచనలు "పుణ్యభూమి నాదేశం, తలారి తీర్పు" పుస్తకాల ఆవిష్కరణ సభ చిలకలూరిపేటలో జరిగింది. పుస్తకావిష్కరణ గావించిన శాసనసభ ఉపసభాపతి శ్రీ నాదెండ్ల మనోహర్. సభలో పాల్గొన్న ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ పేర్ని వీరనారాయణ, మాజీ శాసనసభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్, శ్రీ విడదల సాంబశివరావు, రంగస్థల నటులు శ్రీ జంపని భాస్కరరావు, గుంటూరు జిల్లా అధికార భాషా సంఘం సభ్యులు డా॥ పి.వి. సుబ్బారావు.

గాను, భయభక్తులతోనూ ఉండేవాడు... నటనే అయినా. అందుకే అంత అల్లరి కృష్ణుడితోనూ ఏ సమస్యా ఉండేది కాదు, పైవాళ్ల ఫిర్యాదులు వినవలసి రావడంతప్ప. మా వంశీ చేసే అల్లరి ఫలితం మేమే అనుభవించడం వల్ల బాగా నాటుకుంటోంది. అందులోనూ మాది చిన్న కుటుంబమేమో... వంశీ అల్లరిని మేమే భరించ వలసి వస్తోంది. అవిభక్త కుటుంబాలలో పిల్లలు అల్లరి చేసినా పదిమందికీ పంచబడుతుంది. మాకు అలాంటి అవకాశం లేదు. వంశీకి బడి కెళ్లడం యిష్టం లేదని మాకర్థమయింది. వీడు వెళ్లి ఆడుకునే అవంత్, గోపి, తరుణ్‌లు స్కూలుకి వెళ్తున్నారు. వీడికంటే వాళ్లు ఆరేడు నెలలు కంటే ఎద్దేమీ కారు. వాళ్లు చక్కగా బడికెళ్లి పోతున్నారు. వీడికెందుకో బడివల్ల విముఖత?

ఒకరోజు – వంశీ వారి రేజరూ అవీ తీసి గెడ్డం గీసుకునే కార్యక్రమం చేపట్టాడు. షేవింగ్ క్రీమ్ రాసుకోడం లాంటివయితే ఫరవాలేదు. బ్లేడుతో తమాషా చేయబోతే ఊరుకుంటుందా? బుగ్గమీద కోతపెట్టి వదిలింది. అక్కడంతా రక్తం. మేమయితే భయపడి చచ్చాం... డాక్టరు ఫరవాలేదని భరోసా యిచ్చేవరకూ. అలాంటి గడుగ్గాయి పనులలో మా వంశీ చాలా ప్రవీణుడు. వాడి లీలలు ఎన్నని చెప్పగలను? ఒకటా, రెండా? తెల్లవారితే చాలు వాడేదో తెంపరి పని చేసి నెత్తిమీదికి తెచ్చుకోవడమో... మా నెత్తిమీదికి తేవడమో చేశాడన్న మాటే. అందుకే... ఆ రణపెంకిని... రాలుగాయిని... అల్లరిబాజాని భరించలేక రోజులో కొంతసేపయినా ప్రశాంతంగా ఉండొచ్చు అన్న ఆశతో బడిలో వేయాలనుకున్నాం. కానీ వాడికెందుకో బడికెళ్లడం అంటే యిష్టం లేనట్టుంది.

ఏడీ వంశీ?

ఎక్కడా కనపడడే!

ఎక్కడికి పోయాడు?

ఏం చేస్తున్నాడు?

వాడు కామ్‌గా ఉన్నా భయమే. ఎందుకంటే వాడు పాడుపనులు చేసేటప్పుడు గొంతు ఎత్తకుండాను. గుట్టుచప్పుడు కాకుండానూ కానిచ్చేస్తాడు. ఒకరోజు... ఉప్పు పంచదార కలిపేశాడు అలాగే నిశ్శబ్దంగా కూర్చుని.

ఇంతకీ – ఏడీ వీడు? ఇంట్లోని మూల మూలలా వెతికి, మంచాలకింద చూసి... చివరకు పూజ గదికి వచ్చింది యశోద. వంశీ అక్కడున్నాడు! ఆ పూజామందిరంలో దేముళ్ల ఫొటోలు చాలా ఉన్నాయి. వాటిలో విఘ్నేశ్వరుడిది కూడా ఉంది. వినాయకుడి బొమ్మ పక్కన ఆంజనేయుడిది... ఆ ప్రక్కన శ్రీరాముడు... దాని పక్క శ్రీకృష్ణుడు... కొంచెం దూరంలో సాయిబాబా.

వంశీ ఆ దేముళ్ల ముందు కూర్చున్నాడు.

చాలా బుద్ధిగా కూర్చున్నాడు.

వాడు అంత స్థిమితంగా, కుదురుగా కూర్చోవడం చాలా అరుదు. వాడు అలా బుద్ధిమంతుడైన రాముడిలా మఠం వేసుకుని చేతులు కట్టుకుని కూర్చోడం చూసేసరికి యశోదలో ఆశ్చర్యమూ ఆనందమూ పొంగాయి. అంతలో అనుమానమూ కలిగింది.

ప్రసాదం కోసం తప్ప అక్కడికి రాని వంశీ ప్రత్యేకంగా పూజగదిలోకెందుకు వచ్చి అలా భక్తిగా కూర్చున్నాడు? ఆమెలో కుతూహలం ఏర్పడింది. చిరుగంటల కోసం ద్వారపు తలుపులో అమర్చబడిన రంధ్రాలలో ఒక దాని నుంచి వాడేం చేస్తున్నాడో చూడసాగింది. వినాయకుడి ఫొటో ముందు... కళ్లు మూసుకుని... దణ్ణంపెడుతున్న భంగిమలో రెండు చేతులూ జోడించి– "వంశీ గాడ్! మా అమ్మా వా

న్నా— మమ్మా బళ్ళో వేసేత్తాలట. వొద్దని చెప్పు. మమ్మా బడికి పంపితే వాళ్లని కొట్టేత్తానని చెప్పు... ఏం?" అని ఒకసారి కళ్లు తెరిచి... యీసారి... గణేశుడి వైపు జరిగి దణ్ణంపెట్టాడు. మంకీ గాడ్! ఏమిటా అనుకున్న యశోదకి అనుమానం నివృత్తి అయింది. మంకీ గాడ్ అంటే ఆంజనేయుడు – వంశీ భాషలో.

"గణేశా! మై ఫ్రెండ్!..." వంశీ కొంచెం గట్టిగానే పిలిచాడు.

యశోద అటుచూసింది.

"గణేశా! నేను మాటీవీలో రోజూ చూత్తుంటాను కదా. మన మిద్దలం ఫ్రెండ్స్ం. ఔనా... ఇప్పులు నువ్వు నాకో ఎల్ప్ చెయ్యాలి. నేనూ నీ ఫ్రెండునే కదా అందుకని. మా అమ్ముందా?... మా నాన్నగాలున్నాలా?... ఇప్పులు ఆఫీసులో ఉన్నారు. చీకటి వచ్చాక నాన్నాలు యింట్లో ఉంటాలులే. మలే... గణేశా!... మా నాన్నాలూ, అమ్మా... నన్నేమో స్కూలికి పంపేత్తాలట. స్కూలికి పంపించేదమంటే బళ్లో పదెయ్యడమని. నేను స్కూలుకెల్ను గణేశా..."

హఠాత్తుగా యశోదకొక ఆలోచన వచ్చింది.

"ఎందుకెళ్ళవు?" అని అడిగింది టీవీలోని గణేశుడి గొంతుని అనుకరిస్తూ. వంశీ ఏమీ అనకపోడం చూసి– "చెప్పు ఫ్రెండూ! నువ్వు స్కూలు కెందుకెళ్లవు?" అని మళ్లీ అడిగింది.

"ఎందుకంతే ఎందుకంతే... స్కూల్లో ఎక్కదానకి జాంచెట్లు లేవు..."

"అంతేనా... స్కూలు నుంచి వచ్చాక నీ జామి చెట్టుంటుంది యింట్లో..."

"స్కూల్లో పరిగెత్తనివ్వలు గణేశా! టీచలు చదువు చెప్పేత్తాలు. మనం చదువుకోపోతే కొలతాలు. హోమ్ వక్కిచ్చేత్తాలు... స్కూలు ఏం బావుండదు."

"అక్కడ నీ ఫ్రెండ్సున్నారు... ... అనంత్... తరుణ్... ... ... అవీ వేసుకోచ్చు... ఆడ్ ఎన్ని ... జూ..."

"వొద్దు గణేశా... నాకు స్కూలొద్దు. ఎందుకంటే..."

"ఊ..."


"అక్కల... స్కూల్లో అమ్మ ఉండదు. టీవీ ఉండదు..."

"ఇంటి కొచ్చాక ఉంటాయిగా..." అంది యశోద. ఆమె – వంశీ తన పట్ల చూపుతున్న ప్రేమ చూసి మురిసి ముప్పందమై పోతూం దోవైపు.

"నేనింకా బోలెడు చాలా ఆటలాడుకోవాలి కూడా... గణేశా మై ఫ్రెండ్! నన్ను స్కూలుకి పంపొద్దు అని చెయ్యి మా నాన్నగాలినీ, అమ్మనీ. ఛోటా బీమ్! నువ్వు కూడా గణేశ్‌కి ఎల్ప్ చెయ్యి. ఏం? నీకు కూలా దన్నాలు. వేపో ఎప్పులో నీకు కొబ్బలికాయ కొత్తమంతాలే అమ్మని. ఓ.కె.?" అనేసి బయటకు వచ్చాడు.

యశోదకి నవ్వాగలేదు. నీకు తెలియని విషయం లేదురా అల్లరికన్నా! బంగారు పిడుగూ! అల్లరి పిడుగూ!... అంటూ వాడినెత్తుకుని బుగ్గల మీద గట్టిగా ముద్దులు పెట్టేసుకుంది. "దేముణ్ని బాగానే ప్రార్థించావు కానీ... దేముడు యిలాటి కోరికలు తీర్చడు. బడికెళ్లకపోతే పెద్దవాడివీ, గొప్పవాడివీ ఎలా ఔతావు? బడికెళ్లి చదువుకుంటేనే..." ఆమె వాక్యం పూర్తి చేసేంతలోనే "యశోదా!" అంటూ పిలుపూ, ఆ వెనకే హరిప్రసాదూ. అతని ముఖం వెలిగిపోతోంది.

"ఏమిటంత ఆనందంగా... ఉత్సాహంగా... ఉన్నారు? ఏమైనా శుభవార్తా? అన్నట్లు...




మనం వంశీని వచ్చేవారం స్కూల్లో చేర్పిద్దాం అనుకున్నాం కదా... వీడేం చేసాడో తెలుసా?" చెప్పబోతున్న ఆమెను ఆపేసాడతను.

"ముందు నేను చెప్పేది విను. ఏడాది నుంచి ఎప్పుడా ఎప్పుడా అని ఎదురుచూస్తున్న ప్రమోషన్ ఆర్డర్ యివాళ వచ్చింది. నాకు ప్రమోషన్ వచ్చింది... సీనియర్ అసిస్టెంటుగా. ఒకనెల పోయాక ప్లేసాఫ్ పోస్టింగ్ ఆన్ ప్రమోషన్... వస్తుంది. దానిని బట్టి మనం ఏవూరు వెళ్లాలో తేలుతుంది. ఒక నెల పడుతుంది. అందుకు. అంటే... మనం ఈ ఊర్లో ఉండేది యిక ఒకనెల మాత్రమే. ఇంటి యజమానికి చెప్పేస్తాను. మంచి రోజు చూసుకుని... ఊ... ఇప్పుడు చెప్పు నువ్వు చెప్పదలచుకున్నదేమిటో... అరె... వంశీ! నాకు ప్రమోషన్ వచ్చిందిరా. ఇక నువ్వు సీనియర్ అసిస్టెంట్ గారబ్బాయివి" అంటూ కొడుకునెత్తుకుని ముద్దులు పెట్టాడు.

"అయితే... వంశీ ప్రార్థనని ఆలకించేసి క్షణాలలో వాడి కోరికని తీర్చేశాడన్నమాట - వీళ్ల ఫ్రెండ్ గణేష్!" నవ్వింది యశోద.

"నువ్వేమిటో మాట్లాడుతున్నావు. నాకర్థం కావడంలేదు. వంశీని స్కూల్‌లో చేర్పించడం గురించి యిక యిప్పుడెందుకు? ఇక్కడెందుకు? ఏవూరు వెళ్తామో... అక్కడే చేర్పించొచ్చు. ఒకనెల వరకూ ఆ పని వాయిదా వేయక తప్పదు మరి-"

"అదే నేనూ చెప్పేది అంటూ... వంశీ చేసిన ఘనకార్యం చెప్పి, "ఏమయినా... దేముడు కూడా పిల్లల పక్షమే. వాళ్లేం కోరినా కాదనడు" అంది యశోద.

అందుకేగా పిల్లలూ, దేముడూ... అని వాళ్లిద్దరినీ కలిపారు సినీకవులు కూడా. సరే నా పదోన్నతి శుభసందర్భంగా యివాళ పార్టీ యిస్తాను. బయటతిందాం. ఇంట్లో వంట పెట్టకు. వంశీ! నిన్నిప్పుడు బళ్లో వెయ్యం. కొత్తవూరిలోనే బడి. ఓ.కె.?"

"థ్యాంక్యూ... గణేశా!. అహో... డాడీ!..." అని తండ్రి చంక ఎక్కేసాడు వంశీ. ●